# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు






రైతుల కోసం పోరాటం : ఎర్రబెల్లి 2



సంపుటి : 01 | సంచిక : 208 | వరంగల్ | శుక్రవారం, 08 మే 2026 | పేజీలు : 02






# ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోంది

## ఎంపీ కడియం కావ్య

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** హనుమకొండ జిల్లా సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వేదికగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం-వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు నిర్వహించిన రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళా ముగింపు వేడుకలకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖల తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హాజరయ్యారు. అనంతరం మెగా రైతు మేళాలో ఏర్పాటు చేసిన వివిధ వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, సాంకేతిక స్టాళ్లను సందర్శించి రైతులకు అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతలు, పథకాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ రాత్రింబవళ్లు కష్టపడి చెమటోడ్చి భూమిలో విత్తనాలు నాటి, వాటిని పంటలుగా మార్చి దేశానికి అన్నం పెడుతున్న గొప్ప వ్యక్తి రైతన్న అని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. రైతు కష్టానికి గౌరవం ఇచ్చే ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ అమలు చేసి రైతులకు ఊరటనిచ్చిందన్నారు. రైతు బీమా, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా వంటి అనేక సంక్షేమ పథకాలను రైతులకు అందిస్తూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, ఇందుకోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు మద్దతుగా నిలుస్తోందన్నారు. వ్యవసాయ పనిముట్లపై 50 శాతం సబ్సిడీ అందిస్తూ రైతుల భారం తగ్గిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, వివిధ కార్పొరేషన్ చైర్మన్ లు, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో భద్రాచలం అటవీశాఖ అధికారులు

**కొత్తగూడెం, పాలకుర్తి వాగులు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రూ. 3.50 లక్షలు లంచం తీసుకుంటూ అటవీశాఖ అధికారులు పట్టుబడ్డారు. ఎఫ్‌డీవో సుజాత, చర్ల ఇన్‌ఛార్జి డీఆర్‌వో కృష్ణయ్య రోడ్డు పనుల్లో కొన్ని చెట్లు తొలగించడంతో దానిపై కేసు నమోదు చేయకుండా ఉండేందుకు లంచం డిమాండ్ చేశారు. బాధితులు అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించడంతో వారు డబ్బులు ఇస్తుండగా పట్టుకున్నారు.**




WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




# రైతుల కోసం పోరాటం ఆగదు

## మాజీ మంత్రి ఎర్రబెల్లి




**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** రైతులకు న్యాయం జరిగేంత వరకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని బిఆర్ ఎస్ నేతలు తెలిపారు. హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాజ్యసభ సభ్యులు వద్ది రాజు రవిచంద్ర, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీ మాలోత్ కవిత, కలిసి మాట్లాడారు. రైతు మేళా తో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమి లేదని అన్నారు.ఉత్తమ్, మహేష్ కుమార్ గౌడ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు అర్థం పర్థం లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు.50 శాతం కొనుగోళ్లు కొనలేదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. రైతు బోగస్ ప్రభుత్వం కాంగ్రెస్ ,రైతులను మోసం చేశారని అన్నారు. మహబూబాబాద్,భూపాలపల్లి జిల్లాలో తీవ్ర పంట నష్టం,రైతులు చనిపోయారని, కనీసం అధికారులు వెళ్ళి రిపోర్ట్ రాశారా? అని ప్రశ్నించారు. వరంగల్ రైతు సంఘం కేటీఆర్ అధ్వర్యంలో పెద్ద ఎత్తున విజయవంతం అయిందని తెలిపారు.చనిపోయిన రైతులను ఆదుకోవాలి, పంట నష్టపరిహారం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. వరంగల్ లో జరిగిన సభ చూసి ఓర్వలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని వద్దిరాజు రవిచంద్ర అన్నారు. కరీంనగర్ ఎమ్మెల్యే కార్యాలయం పై జరిగిన దాడిని బీ ఆర్ ఎస్ పార్టీ ఖండించారు.బీజేపీ గుండాలు చేసిన దాడి అత్యంత హేయమైన చర్య అని పేర్కొన్నారు. బండి సంజయ్ వాడిన భాష చాలా అసహ్యంగా ఉందని,ఇలాంటి దాడులు మంచిది కాదని తెలిపారు.మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ రైతుల బాధలు తెలియని నాయిని రాజేందర్ రెడ్డి సిగ్గులేదు ..కేసులు పెడుతున్నాడు..రైతు గురించి ఆయనకు ఏం తెలుసు అని అన్నారు.ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్లో నిర్వహించిన సభకు అనుమతి ఇవ్వకుండా ప్రభుత్వం కుట్రలు చేసిందిని అన్నారు. కాంగ్రెస్ హామీలు ఇచ్చి మోసం చేసింది అని తెలిపారు. చిన్న సింహం వస్తేనే కాంగ్రెస్ నేతలు ఇంత భయపడుతున్నారు . ఇక పెద్ద సింహం బయటకొస్తే కాంగ్రెస్ నేతల పరిస్థితి ఏమిటో అని అన్నారు.ఈ ప్రెస్ మీట్ లో కార్పొరేషన్ మాజీ చైర్మన్లు డాక్టర్ కె .వాసుదేవ రెడ్డి, వై.సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

# పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** తెలంగాణ పద్మశాలి కార్పొరేషన్, చేనేత అభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేయడం అభినందనీయమని, పద్మశాలి సహకార సంస్థ చైర్మన్ గా గూడూరు శ్రీనివాస్, చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ గా దూడం వెంకటరమణలను నియమించడం పట్ల పద్మశాలి సంఘం హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలుకమారి వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పెనుగొండ రమేష్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్, పోపా జనగాం జిల్లా సహాయ కార్యదర్శి చిదురాల ఎల్లయ్య లు మాట్లాడుతూ తెలంగాణ పద్మశాలి కార్పొరేషన్, చేనేత అభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేస్తూ, చైర్మన్ లను నియమించడం పట్ల తెలంగాణ రాష్ట్ర సీయం శ్రీ అనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. చేనేత కార్మికుల ఆర్థిక, సామాజిక అభివృద్ధితో పాటు చేనేత రంగ పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేయాలని, దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ లలో చేనేత వస్త్రాల ఉత్పత్తులను విక్రయించే విధంగా ప్రభుత్వం ప్రోత్సహించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత ఐక్య వేదిక మండల ప్రధాన కార్యదర్శి చిలుకమారి సోమేశ్వర్, చిలుకమారి శ్రీధర్, చిలుకమారి శివ, పెనుగొండ సోమశేఖర్,చిలుకమారి ఉప్పలయ్య, ఆనంద్, కూరపాటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాం పరిశీలించిన కలెక్టర్




**జనగామ, పాలకుర్తి వాణి:** భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, నెల వారీగా తనిఖీలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో గల ఈవీఎం గోదాంను గురువారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి పరిశీలించారు. భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, మంటల నియంత్రణ పద్ధతులను పర్యవేక్షించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. జనగామ ఆర్డీఓ గోపీరాం, తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంటా, రవాణా ఒకేసారి వేగంగా కావాలి

**జనగామ, పాలకుర్తి వాణి :** అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు, రవాణా వేగం గా జరగాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. లింగాల ఘనపూర్, నెల్లూట్ల, వనపర్తి, దేవరుప్పుల మండలం దరావత తండా, సీతారామ్ పూర్ గ్రామల లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలని కలెక్టర్ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ఇప్పటి వరకు ఎంత ధాన్యం వచ్చింది.. ఎంత మందికి టోకెన్ ఇచ్చారు.. ఎంత కొనుగోలు చేసారు... లారీలు ఏ టైం కి వస్తున్నాయి.. లోడింగ్, ఆన్ లోడింగ్ కి ఎంత టైమ్ పడుతుంది అని తదితర వివరాలను కలెక్టర్ కేంద్ర నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు.




## కాలినడకన కొండగట్టుకు వెళ్లిన స్వాములు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి మండలం తీగారం గ్రామం నుంచి కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనం కోసం హనుమాన్ స్వాములు కాలినడకన భక్తి శ్రద్ధలతో ఇరుముడి కట్టుకొని బయలుదేరారు. గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాములు పాదయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బెల్లి సోమయ్య, పోగు నాగరాజు, రేగుల కుమారస్వామి, చెన్నూరు శ్రీనివాస్,రేగుల సమ్మయ్య,చెన్నూరి ఉపేందర్, బాల స్వాములు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయాలతో ప్రజా ఉద్యమాలు

### సిపిఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి




**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై అమరవీరుల ఆశయాలతో కమ్యూనిస్టులం ఐక్యంగా ప్రజా ఉద్యమాలు ముందుకు తీసుకెళ్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి అన్నారు. గురువారం జనగాం జిల్లా పాలకుర్తి మండలంలోని దర్దపల్లి గ్రామంలో సిపిఎం సిపిఐ జెండా ఆవిష్కరణ అమరవీరుల స్థూపం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ పాలకుర్తి ప్రాంతంలో నాటి నైజాం రజాకర్లకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర ఈ ప్రాంతానికి ఉందని, భూస్వాములకు వ్యతిరేకంగా, వెట్టి చాకిరి విముక్తి కోసం ఎర్రజెండా నాయకత్వంలో ఎందరో అమరవీరులు పోరాటం చేసిన చరిత్ర ఎర్రజెండకు దక్కిందని వారు అన్నారు.దేశంలో కేంద్ర ప్రభుత్వం మతరాజ్య స్థాపనకు కుట్రలు పన్నుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.కార్పొరేట్ శక్తులను మతతత్వవాదులను పెంచి పోషిస్తూ ప్రజల్లో చీలికలు తెచ్చే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, మునిగాల రమేష్, చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదర్, మూస్కు ఇంద్రారెడ్డి, సోమ అశోక్ బాబు, సిపిఐ జిల్లా నాయకులు తిరుపతిరెడ్డి, గుమ్మడి రాజు నరేష్, దర్దపల్లి సర్పంచ్ గణపురం రేణుక సురేష్, ఉప సర్పంచ్ బాల వేణి సోమయ్య, మాజీ సర్పంచులు మంద సోమయ్య, భూమండ్ల జాహ్నవి దండయ్య,గౌడ సంఘం అధ్యక్షులు గిరగాని నరసయ్య, వేల్పుల యాకలక్ష్మి, ఈశ్వర్, కనుక చారి,కాకర్ల రమేష్, తాళ్లపల్లి కుమార్, ముసుగు వీరయ్య, గడ్డి రామచంద్రం, ఏ బుచ్చిరెడ్డి, తోటరాజు, వేల్పుల కొమురయ్య, కే యాకయ్య, పి సోమయ్య, పెద్దాపురం, కే బుచ్చయ్య, జి లచ్చమ్మ, రేగుల యాకయ్య, కృష్ణ, జి సోమ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తాం..

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పాటు, మౌలిక వసతులు మెరుగుపరచడం కోసం దృష్టి పెడతామని విద్యుత్ అధికారులు పేర్కొన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాలను జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో రైతు వేదికలో ఎ ఈ రణధీర్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ద్వారా ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిని, రాబోయే రోజుల్లో అమలు చేయనున్న ప్రణాళికలను వివరించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా, మౌలిక వసతుల మెరుగుదల సేవల పట్ల రైతులకు వివరించారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కమ్మగాని విజయ నాగన్న గౌడ్, కారు పోతుల శ్రీనివాస్ గౌడ్, లోనే శ్రీనివాస్ రెడ్డి, మాచర్ల స్వరూప, పోషాల వెంకన్న, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341